
మహిళలకు రేషన్ కిట్‌లను అందజేస్తున్న బాడీ బిల్డర్, కాంగ్రెస్ నాయకుడు మానుక రాజుయాదవ్


మహిళలకు కేక్ తినిపిస్తున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


మహిళా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ టి.మహేశ్వరి


జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క


మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నీలిమ


వెంగళరావునగర్‌లో మహిళలకు బహుమతులు అందజేస్తున్న సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ పి.రాధారెడ్డి


మహిళకు పురస్కారం అందజేస్తున్న సినీ నటుడు సుమన్


మహిళలకు జ్ఞాపికలు అందజేస్తున్న ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు

మగువకు వందనం

బంజారాహిల్స్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పని ప్రదేశాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మహిళలు కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని తన క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు రాజకీయ, పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో విశేషంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు తగిన గౌరవం ఇవ్వడంతో పాటు వారికోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళలకే కేటాయిస్తున్నామని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లో జరిగిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ బారతీనాయక్, ఫిలింనగర్‌లో జరిగిన వేడుకల్లో 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. సంజీవరెడ్డినగర్‌లో ప్రముఖ బాడీ బిల్డర్ మానుక రాజుయాదవ్ మహిళలకు రేషన్ కిట్‌లను అందజేశారు.


మహిళలకు టిఫిన్ బాక్స్‌లు అందజేస్తున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి


యూసుఫ్‌గూడ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ వినీలను సన్మానిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు

అమీర్‌పేట్ డివిజన్ పరిధిలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమీర్‌పేట డివిజన్ పరిధిలోని ఎస్‌ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సనత్ నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా కోట నీలిమ మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వాలు మహిళలను పట్టించుకోలేదని విమర్శించారు.

వెంగళరావునగర్‌లో..

పంజాగుట్ట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): స్త్రీ లేకపోతే మనిషి పుట్టుక లేదని, కల్మషం లేని స్వచ్ఛమైన ప్రేమను పంచేది మహిళామూర్తులేనని సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పి.రాధారెడ్డి అన్నారు. ఏపీ యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పీవీ రవిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వెంగళరావునగర్‌లో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.రాధారెడ్డి కేక్ కట్ చేసి మహిళలు, యువతులకు బహుమతులు అందజేశారు.


మహిళా దినోత్సవంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా తదితరులు

సిద్ధార్థనగర్‌లో..

సిద్ధార్థనగర్ కమ్యూనిటీహాలులో శనివారం కార్పొరేటర్ దేదీప్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 డీఎంసీ జకీయా సుల్తానా హాజరై వైద్యులు రమారాణి,భావన, అయేషా, ఆశ్రితలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారితో పాటు మధురానగర్ పీఎస్ మహిళా కానిస్టేబుళ్లు, అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, జీహెచ్‌ఎంసీ పారిశుధ్య విభాగం కార్మికులను ఆమె సన్మానించారు.


సిద్దార్థనగర్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ దేదీప్య, సర్కిల్19 డీఎంసీ జకీయా సుల్తానా, వైద్యులు

ప్రేమ్‌నగర్‌లో..

ఖైరతాబాద్ ప్రేమ్‌నగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో మహిళా దినోత్సవం నిర్వహించారు. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు మహిళలను నెహ్రూ యువ కేంద్రం హైదరాబాద్ జిల్లా యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా సన్మానించారు. ఈ వేడుకల్లో ప్రేమ్‌నగర్ ఫెడరేషన్, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.


ఫిలింనగర్‌లో మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

బ్రాహ్మణవాడిలో..

బేగంపేట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): బేగంపేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణవాడిలోని స్వామి రామానంద స్మారక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ మహేశ్వరి పాల్గొన్నారు. మహిళా పారిశుధ్య కార్మికులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరి, సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 13న షిరిడీ సాయి-లక్ష్మి మహాయజ్ఞం

పంజాగుట్ట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): నగరంలో మొదటిసారిగా సాయిభక్త్ లక్ష్మీబాయి షిండే ట్రస్ట్, సాయిబాబా మందిరాలు, భక్తుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న ఎన్టీఆర్ మైదానంలో షిరిడీ సాయి-లక్ష్మి మహాయజ్ఞం-2025 నిర్వహిస్తున్నామని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అరుణ్‌రావు షిండే గైక్వాడ్ పాటిల్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ ట్రస్టీ సంగీత షిండే, సాయిబాబా భక్తులు టి.రామ్మోహన్‌రావు నాయుడు, డాక్టర్ కిషోర్‌కుమార్‌లతో కలిసి షిరిడీ సాయి-లక్ష్మి మహాయజ్ఞం-2025, సాయిభక్తుల మహాకుంభ్ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాయజ్ఞం పాల్గొనే దంపతులు తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు.

విదేశాల్లో విద్యావకాశాలపై అవగాహన

బంజారాహిల్స్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యావకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సూచించారు. బంజారాహిల్స్ హయత్ ప్యాలెస్‌లో గ్లోబల్ ట్రీ నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విదేశాల్లో మెరుగైన విద్యావకాశాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. గ్లోబల్ ట్రీ వ్యవస్థాపకుడు శ్రీకర్ అలపాటి మాట్లాడుతూ.. యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రస్తుత ప్రవేశ విధానాలపై విద్యార్థులకు అవగాహన కలిగించినట్లు తెలిపారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందుబాటులో ఉన్నాయని ఆయన వెల్లడించారు.

రచయిత్రి అరుణకుమారికి అవార్డు ప్రదానం

ఎర్రగడ్డ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మహిళామణులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎమ్మెల్సీ, రచయిత, గాయకులు గోరేటి వెంకన్న అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఎర్రగడ్డకు చెందిన రచయిత, కవయిత్రి మండపాక అరుణకుమారికి ఆయన అవార్డు అందజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విమల సాహితీ సమితి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జె.విద్యాధర్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు.

బాలుడిపై శునకం దాడి.. పోలీసులకు ఫిర్యాదు

బంజారాహిల్స్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): బాలుడిపై శునకం దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. అయితే యజమానులు కుక్కకు వ్యాక్సిన్ వేయించలేదని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నెల 5న శ్రీకృష్ణానగర్‌కు చెందిన జ్యోతి పెద్ద కుమారుడు నకుల్‌ను వారి ఇంటి పక్కనే ఉండే సురేందర్ రావుకు చెందిన పెంపుడు కుక్క కరిచింది. దీంతో బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో నారాయణగూడ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కుక్కకు వ్యాక్సిన్ ఇప్పించకపోవడం వల్ల తన కుమారుడికి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని, సురేందర్‌రావుపై చర్యలు తీసుకోవాలని ఆమె జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సిటీ బస్‌లో ప్రయాణికుడి గొలుసు అపహరణ

పంజాగుట్ట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): సిటీ బస్‌లో ప్రయాణిస్తున్న వ్యక్తి మెడలో నుంచి బంగారు గొలుసు అపహరించిన ఘటన శనివారం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పాలకొల్లుకు చెందిన వి.సత్యనారాయణ నిమ్స్‌లోవైద్య పరీక్షల కోసం నగరానికి వచ్చి కూకట్‌పల్లిలో బస్సు ఎక్కాడు. నిమ్స్ వద్ద బస్సు దిగడానికి ద్వారం వద్దకు వెళ్తుండగా నలుగురు వ్యక్తులు అతడిని చుట్టుముట్టారు. బస్సు దిగిన తరువాత చూసుకోగా మెడలో ఉన్న 15 గ్రాముల బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో బాధితుడు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బాలికను బలవంతంగా పెళ్లి చేసుకున్న యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): బాలికను కిడ్నాప్ చేసి బలవంతంగా పెళ్లి చేసుకొని లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నివసించే బాలిక పదవ తరగతి చదువుతోంది. కల్యాణ్ అనే యువకుడు కొన్ని నెలల క్రితం ఆమెను విశాఖపట్నం, యాదాద్రి తదితర ప్రదేశాలకు తీసుకెళ్లడంతో పాటు పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు మొదట మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. బాలికను రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న కల్యాణ్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గ్యాస్ సిలిండర్ పేలడంతో నలుగురికి గాయాలు

బోరబండ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన ఎర్రగడ్డ సంజయ్‌నగర్‌లో జరిగింది. ఎస్‌ఐ బి.మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గ్యాస్ సిలిండర్ పేలడంతో జి.ప్రసాద్ (29), అతని భార్య భవానికి తీవ్ర గాయాలు కాగా, పక్క పోర్షన్‌లో ఉండే మహదేవ్(50), అతని మనవరాలు మహాలక్ష్మి(16)కి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఇంటి గోడ ధ్వంసమైంది. తీవ్రంగా గాయపడిన దంపతులను స్థానికులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నీరా కేఫ్‌ను గౌడ కార్పొరేషన్‌కు అప్పగించాలి

- గౌడ సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి
- టూరిజం శాఖ ఎండీతో పాటు కేఫ్ కాంట్రాక్టర్ శంకర్‌రెడ్డిపై చర్యలకు డిమాండ్

ఖైరతాబాద్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ టూరిజం శాఖ ఎండీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఆయన్ను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని గౌడ సంఘాలు డిమాండ్ చేశాయి. నీరా కేఫ్‌లోని గౌడ ప్రతిమలు తొలగించి ఆస్తులను ధ్వంసం చేసిన కాంట్రాక్టర్ శంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌడ సంఘాల ప్రతినిధులు శనివారం లేక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. గౌడల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే నీరా కేఫ్‌ను గీత కార్పొరేషన్‌కు దక్కకుండా టూరిజం శాఖ ఎండీ కుట్ర చేశారన్నారు. శంకర్‌రెడ్డికి ఇచ్చిన కాంట్రాక్టును గౌడ సంఘాల ఆందోళనలతో రద్దు చేసినప్పటికీ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నీరా కేఫ్‌లో ఇప్పటి వరకు జరిగిన లావాదేవీల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తిగా భావించే నీరా కేఫ్ ఆస్తులను ధ్వంసం చేసిన శంకర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, కేఫ్‌ను గీత కార్పొరేషన్‌కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే లక్షలాది మందితో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బండి సాయన్న గౌడ్, గౌడ బిజినెస్ నెట్‌వర్క్ నేత చీకటి ప్రభాకర్ గౌడ్, గౌడ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షుడు చెక్కిళ్ల మధుసూదన్‌గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్ గౌడ్

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- దేవేందర్ ముదిరాజ్

పంజాగుట్ట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ(మెపా) వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. హామీల సాధన కోసం త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు చేపడతామన్నారు. మెపా ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహిళా దినోత్సవం, రాష్ట్ర కార్యవర్గ సమావేశం, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన పలువురు మహిళా ఉద్యోగులను సన్మానించారు. దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ముదిరాజ్ నాయకులు జాతి ప్రయోజనాల కోసం ఏకతాటిపైకి రావాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బి.జగన్మోహన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్, చిరంజీవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 25 నుంచి 'భాగవత ధర్మ శంఖారావం'

పంజాగుట్ట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): గోల్డెన్ అవతార్ యూనివర్సల్ చైతన్య మహాప్రభు మహాభారత్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వివిధ ధార్మిక సంస్థల సహకారంతో సనాతన భగవద్గీత భాగవత ధర్మ శంఖారావాన్ని నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఏబీ చైతన్య దాస్ తెలిపారు. ఈ శంఖారావాన్ని రంగారెడ్డి జిల్లా చేగురులోని కన్హా శాంతివనంలో ఏప్రిల్ 25 నుంచి 27 వరకు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సనాతన భగవద్గీత భాగవత ధర్మ శంఖారావానికి సంబంధించిన బ్రోచర్‌ను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ఆల్ ఇండియా ఓల్డ్ టెంపుల్ రినోవేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్‌కే జైన్, మేనేజింగ్ ట్రస్టీ రిదీష్ జాగిర్దార్, హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రియదర్శినితో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఈ నెల 16న నెక్లెస్ రోడ్డులో 5కె, 10కె రన్

ఈనెల 16న నెక్లెస్ రోడ్డులో మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రన్ ఫర్ గోమాత 5కె, 10కె రన్, వాక్ నిర్వహిస్తున్నామని మహేశ్వర గోశాల నిర్వాహకులు వీరారెడ్డి తెలిపారు.



మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్, ఫిష్ విక్రయ స్టాల్, వస్త్ర కుట్టు శిక్షణ స్టాల్

ఇందిరా మహిళా శక్తి సభలో ఆకట్టుకున్న స్టాల్స్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

హైదరాబాద్ సిటీ/ మారేడ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సభలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులు ప్రదర్శించారు.

ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎస్‌ఆర్టీసీకి చెందిన 20 ఇందిరా మహిళా శక్తి బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. సాయంత్రం 4 తర్వాత మహిళలు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.


సభకు తరలివచ్చిన మహిళలు

64 లక్షల మందికి ఉపాధి

రాష్ట్రంలో సెర్ప్-మెప్మాతో మహిళా సంఘాల ద్వారా 64 లక్షల మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మహిళా సంఘాలు గ్రూపులుగా ఏర్పడి తయారు చేస్తున్న అన్ని రకాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోంది.

- ఎంపీ కృష్ణ, సెర్ప్ డైరెక్టర్

32 జిల్లాల్లో 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు

తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ కేటాయించాలని నిర్ణయించింది. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 32 జిల్లాల్లో మహిళా సంఘాలకు 2 మెగావాట్ల చొప్పున 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

- వావిల్లా అనిలా, టీజీఎస్ రెడ్కో, ఎండీ

'ఇండియన్ సిల్క్ గ్యాలరీ' ప్రారంభం

బంజారాహిల్స్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేతకారులను ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించడం శుభపరిణామమని మంత్రి కొండా సురేఖ అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన సిల్క్ ఎగ్జిబిషన్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. చేనేతకారులకు ప్రోత్సహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్‌లను ఆమె అభినందించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఇక్కడ అందుబాటులో ఉంచారని, 80 స్టాల్స్ ఏర్పాటు చేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్‌కుమార్ తెలిపారు. పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నారాయణపేట్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన, అరుదైన చీరలు ఉన్నాయని, ఈ నెల 16 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్, డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, హ్యాపీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శనలో ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ


కేంద్ర మంత్రితో జితేందర్ రెడ్డి, శివసేనారెడ్డి

తెలంగాణలో క్రీడాభివృద్ధికి సహకరించండి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలని క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రాష్ట్ర ప్రభుత్వ క్రీడాశాఖ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్ శివార్లలోని కన్హా ఆశ్రమంలో జరిగిన చింతన్ శిబిర్ రెండో రోజు కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టే క్రీడా కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందించాలని వారు కోరారు. మెదక్‌లోని 'సాయ్' సెంటర్‌ను తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడాశాఖ కార్యదర్శి జయేష్ రంజన్, శాట్ వీసీ-ఎండీ సోనీ బాలాదేవి, శాట్ అధికారులు వెంకటేశ్వరరావు, నందకిశోర్ గోకుల్ పాల్గొన్నారు.

ఆస్తిలో మహిళలకు సమాన హక్కు ఎన్టీఆర్ ఘనతే

- మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

హైదరాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన అన్నారు. ఎన్టీఆర్ పార్టీని ప్రారంభించినప్పుడు తన చేత తెలుగుదేశం పార్టీ పేరును పలికించారని చెప్పారు. ఓటు హక్కు కోసం ప్రారంభమైన నారీ శక్తి నేడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతున్నదని ప్రసూన పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్టీఆర్‌భవన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారం


లోక్ అదాలత్‌లో పాల్గొన్న జడ్జీలు న్యాయవాదులు

అడ్డగుట్ట, మార్చి 8(ఆంధ్రజ్యోతి): కోర్టులో కొనసాగుతున్న పెండింగ్ కేసులకు ఇరువర్గాలు రాజీకొస్తే లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని సికింద్రాబాద్ సివిల్ కోర్టు మహిళా న్యాయమూర్తి ఎస్.ప్రశాంతి తెలిపారు. జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమంలో సికింద్రాబాద్ సివిల్ కోర్టులో పెండింగ్ కేసుల పరిష్కారం అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కోర్టులో కొనసాగుతున్న పెండింగ్ కేసులకు ఇరువర్గాలు రాజీకొస్తే కేసులు పరిష్కారం అవుతాయన్నారు. లోక్ అదాలత్‌లో 3వ సివిల్ కోర్టులో న్యాయమూర్తి వేణు, కమిటీ సభ్యురాలు మహేశ్వరి ఆధ్వర్యంలో బ్యాంక్‌కు సంబంధించిన 48 కేసులు పరిష్కారం, ఇతర సివిల్ కేసులో 24 ఒక రోజులో పరిష్కారయ్యాయి. సివిల్ కేసులకు సంబంధించి 48 బ్యాంకు కేసులు పెండింగ్ కేసులు పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో 11వ ఏసీఎంఎం జడ్జి పి. దేవిమానస, కమిటీ సభ్యురాలు విమల, 18వ ఏసీఎంఎం న్యాయమూర్తి శీరిష, కమిటీ సభ్యురాలు నాగరాణి, 19వ ఏసీఎంఎం న్యాయమూర్తి ఎం.అరుణ, 20వ ఏసీఎంఎం కోర్టు న్యాయమూర్తి ఆశలత, కమిటీ సభ్యురాలు గీతాంజలి, 22వ కోర్టు మహిళా న్యాయమూర్తి సంకెత్ మిత్ర, కమిటీ సభ్యురాలు శ్రుతిలయతో పాటు సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై వసంత్ కుమార్, ఉపాధ్యక్షుడు సీనియర్ న్యాయవాది టీవీ రమణ, హిమవర్థలతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పల్లవి మోడల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్‌లో శనివారం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈసందర్భంగా నర్సరీ, ఎల్‌కేజీ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించారు. యూకేజీలో తాము నేర్చుకున్న జ్ఞానం, నైపుణ్యాలను పాటల ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సీఎస్ రాధా, ప్రిన్సిపాల్ విజయలక్ష్మిసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, మార్చి 8(ఆంధ్రజ్యోతి)

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్ మన్నన్


అబ్దుల్ మన్నన్‌ను శాలువాతో సత్కరిస్తున్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు

తార్నాక, మార్చి 8(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా తార్నాక ప్రాంతానికి చెందిన మహ్మద్ అబ్దుల్ మన్నన్ నియమితులయ్యారు. శనివారం సికింద్రాబద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ మోసిన్ కురేషీ నియామక పత్రం జారీ చేశారు. అనంతరం సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ మహ్మద్ అబ్దుల్ మన్నన్‌ను శాలువాతో సత్కరించారు.

మెట్టుగూడ- చిలకలగూడ ఆర్‌యూబీ మూసివేత


మూసివేసిన ఆర్‌యూబీ వద్ద కార్పొరేటర్ సునీత

చిలకలగూడ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ-చిలకలగూడ ఆర్‌యూబీ మూసివేత పనుల నిమిత్తం రాకపోకలు నిలిపివేసినట్టు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత తెలిపారు. నాలుగు నెలల వరకు పనులు జరుగుతన్న నేపథ్యంలో ఈ దారిలో వెళ్లే వారు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించాలని సూచించారు. మెట్టుగూడ నుంచి చిలకలగూడ, సీతాఫల్‌మండి, తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ఇది దగ్గర దారి కావడం వల్ల చాలా మంది ఈ ఆర్‌యూబీని ఉపయోగిస్తుంటారు. త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం


కంటి పరీక్షలు చేసుకుంటున్న శ్యామ్ కుమార్.

తిరుమలగిరి, మార్చి 8(ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం మల్లారెడ్డి ఆస్పత్రి వైద్య బృందంచేత ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కంటోన్మెంటు బోర్డు 7వ వార్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగింది. మోకాళ్ళ నొప్పులు, దగ్గు, జ్వరం, కంటి సంబంధిచిన వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 200 మంది ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. మహిళా వైద్య బృందం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రుక్మయ్య, పెర్మాల్, చిన్నన్న, రాజా రెడ్డి, ఉమేష్, సురేష్, మణి, సంపక్క, జయ, అర్చన, రాగిణి, పద్మావతి, లావణ్య పాల్గొన్నారు.



కంటోన్మెంటు బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా బాధ్యతలు స్వీకరించిన భానుక నర్మదను శనివారం ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిస్తున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరసింహన్, తదితరులు

- తిరుమలగిరి, మార్చి 8(ఆంధ్రజ్యోతి)


చిలకలగూడ పార్కు వాకర్స్ డెవలప్‌మెంట్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు


పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మహిళలను సత్కరిస్తున్న నాయకులు

మగువకు వందనం

● ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సికింద్రాబాద్/ బౌద్ధనగర్/ తిరుమలగిరి/ రాంగోపాల్‌పేట్/ మారేడుపల్లి/చిలకలగూడ, మార్చి 8(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులు, పలు పార్టీ నేతలు, మహిళా సంఘాల సభ్యులు కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. మహిళల శక్తి, సామర్థ్యాలను, ప్రాముఖ్యతను వివరించారు.

- రసూల్‌పూరలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ కమ్యూనిటీహాల్‌లో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశా రు. సీపీడీఓ డాక్టర్ స్వప్న, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ సుధ, మహిళ మండలి అధ్యక్షురాలు యూసుబ్ భాను, డాక్టర్ సుష్మ, శాంసన్ పద్మ, వనజ తదితరులు పాల్గొన్నారు.
- సీతాఫల్‌మండి డివిజన్ చిలకలగూడ జీహెచ్ఎంసీ పార్కులో చిలకలగూడ పార్క్ వాకర్స్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు మహిళలను శాలువాతో సత్కారించారు. రమా, సునీతా, సువర్ణ, నీలిమా, జ్యోతి పాల్గొన్నారు.
- పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మాదిగ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సురారం సుజాత ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకురాళ్లు రేణుకా మాదిగ, దుర్గాబాయి, సరోజ, లక్ష్మీ, సరోజిని, అంబికా, సలోని, కన్యాకుమారితో పాటు జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.
- బౌద్ధనగర్ జెట్వాన్ బుద్ధ విహార్‌లో మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్-గట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డొమెస్టిక్ వర్కర్స్ స్టేట్ కో-ఆర్డినేటర్ సిస్టర్ జెన్‌స్టన్, హైదరాబాద్ జిల్లా ఫీల్డ్ కో ఆర్డినేటర్ మంజుల, సికింద్రాబాద్ మహిళా అధ్యక్షురాలు కల్పనా, పాల్గొన్నారు.
- **రెజిమెంటల్‌బజార్:** సికింద్రాబాద్ వైఎంసీఏలో గ్లోబల్ గ్లోరియస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ శాఖ జాయింట్ డైరెక్టర్ కృపా స్వరూప రాణీ స్త్రీల చైతన్యం, హక్కుల గూర్చి ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సెలవు దినంగా ప్రకటించాలని రెవరెండ్ దాసరి గ్లోరియా ఆనంద్ అన్నారు. మహిళలను శాలువ, మెమెంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్ ప్రేమ్‌కుమారి, రెవరెండ్ డాక్టర్ దాసి రమాబాయి, గాంధీ, సువార్తమ్మ,ఆర్చ్ బిషప్ రెవరెండ్ డాక్టర్ టీపీ విజయ్ కుమార్, ఎల్టీ కల్నల్ డాక్టర్ అల్లాడి నతనేలు, రెవరెండ్ సీహెచ్ హెలెన్ సలోమి, ఏసీటీసీ ప్రొఫెసర్ రెవరెండ్ కేవీ మల్లేష్ కుమారి పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ పార్క్‌లేన్‌లోని పార్శీ హైస్కూల్ ఆవరణలో 50 మంది మహిళా ఉపాధ్యాయినీలు, ఇతర సిబ్బందికి చేనేత చీరలతో సత్కరించారు. పాఠశాల కమిటీ ట్రస్టీ నాదిర్ చినాయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ చారీ, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీవీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

- కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్ అధ్వర్యంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని నల్లగుట్ట చుట్టాల బస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ కేక్ కట్ చేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు హేమంత్, త్రికాల శ్రీనివాస్, వెంకట్, అఖిల్, శ్రీలత, సదానంద్ పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి: కంటోన్మెంట్ న్యూబోయిన్‌పల్లి కంసరి బజార్‌లోని మూవీస్ పార్క్ వద్ద కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో టిస్కా మిస్ ఇండియా డాక్టర్ మానస కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చంద్రకళ, వాసంతి, వసుందర, రజిని, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గులాబీ పువ్వులతో శుభాకాంక్షలు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్: రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో ఆపద వస్తే వెంటనే 139 నెంబరుకు కాల్ చేయాలని నాంపల్లి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన ప్రయాణికులకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బేగంపేట్, నాంపల్లి నుంచి ఇతర ప్రాంతాలకు రైళ్లలో వెళ్లే ప్రయాణికులకు 200 గులాబీ పువ్వులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బేగంపేట్ ఆర్పీఎఫ్ ఎస్సై నసీమా, ఆర్పీఎఫ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

రైళ్లలో మహిళల రక్షణకు ప్రత్యేక దృష్టి

రైళ్లలో ప్రయాణం చేస్తున్న మహిళా ప్రయాణికులకు ఆర్పీఎఫ్ పూర్తిగా రక్షణగా ఉంటోందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సీనియర్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మహిళా ప్రయాణికులకు ఆర్పీఎఫ్ మహిళా పోలీసులు గులాబీ పువ్వు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రైళ్లలో ప్రయాణం చేస్తున్న మహిళా ప్రయాణికుల భద్రత రక్షణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రైళ్లలో ప్రయాణం చేస్తున్న ఇప్పటి వరకు భద్రత విషయంలో 650 కరపత్రాలను పంపిణీ చేశామన్నారు.

ఆడపిల్లలకు జన్మనిస్తే రూ.5000 బహుమతి

బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి ప్రాంతంలో మహిళలు ఆడపిల్లలకు జన్మనిస్తే రూ. 5000 బహుమతి అందిస్తామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ న్యూ బోయిన్‌పల్లి చిన్నతోకట్ట సంజీవయ్యనగర్ కాలనీలో, పెద్ద తోకట్టలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం జంపన్న ప్రతాప్ మహిళలతో కేక్ కట్ చేయించి సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షు లు అశోక్, రామారావు, వరప్రసాద్, మహిళలు వరదరాణి, జ్యోతి, సుష్మ, లత, వాసంతి, రజిని, భాగ్యమ్మ, వందన, ఆండాళమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

అడ్డగుట్ట: అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో అడ్డగుట్ట డివిజన్‌లో పనిచేస్తున్న జీహెచ్‌ఎంసీ కార్మికులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామేశ్వర్‌గౌడ్, లింగాని శ్రీనివాస్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

'మహిళలకు సమాన హక్కులు ఉండాలి'

మహిళలకు సమాన హక్కులు ఉండాలని ఐద్వానగర కార్యదర్శి శారద సూచించారు. శనివారం అడ్డగుట్ట ఐద్వా కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో ఐద్వా సికింద్రాబాద్ అధ్యక్షురాలు అంజమ్మ, ఫాతిమా జ్యోతి, ముత్తు, ఫాతిమా, అరుణ, పుష్ప పాల్గొన్నారు.


బౌద్ధనగర్‌లో గృహ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు


సర్దార్ వల్లబాయ్ పటేల్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేశ్


తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సత్కారిస్తున్న ఇన్‌స్పెక్టర్ మధుబాబు


చిలకలగూడ ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ కార్యాలయంలో కేంద్రీయ విద్యాలయ మాజీ గ్రంథాలయ అధికారి అరుణకుమారికి జ్ఞాపిక అందజేస్తున్న రైల్వే డాక్టర్ జ్యోత్న, డాక్టర్ కృష్ణవేణి తదితరులు


బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో గులాబీ పువ్వు ఇస్తున్న ఆర్పీఎఫ్ సీఐ కల్పన ఎస్సై నసీమా


సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మహిళా ప్రయాణికులకు భద్రతపై అవగాహన కల్పిస్తున్న దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సీనియర్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ


బోయిన్‌పల్లిలో జరిగిన వేడుకలో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్


అడ్డగుట్టలో ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో పాల్గొన్న ఐద్వా నగర కార్యదర్శి శారద, తదితరులు


మహంకాళి పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న ఏసీపీ సదయ్య, ఇన్‌స్పెక్టర్ పరశురాం



సికింద్రాబాద్ పార్క్‌లేన్ బీఆర్‌జేసీ పార్శీ హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ట్రస్టీ నాదిర్ చినాయ్


సికింద్రాబాద్ వైఎంసీఏలో రెవరెండ్ డాక్టర్ దాసరి గ్లోరియా ఆనంద్‌ను సన్మానిస్తున్న మహిళలు


రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ కోట నీలిమ


తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో కేక్ కట్ చేస్తున్న ఎస్సై ఆంతోనియమ్మ







మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్, ఫిష్ విక్రయ స్టాల్, వస్త్ర కుట్టు శిక్షణ స్టాల్

ఇందిరా మహిళా శక్తి సభలో ఆకట్టుకున్న స్టాల్స్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

హైదరాబాద్ సిటీ/ మారేడ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సభలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులు ప్రదర్శించారు.


సభకు తరలివచ్చిన మహిళలు

ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టీసీకి చెందిన 20 ఇందిరా మహిళా శక్తి బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. సాయంత్రం 4 తర్వాత మహిళలు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

64 లక్షల మందికి ఉపాధి

రాష్ట్రంలో సెర్ప్-మెప్మాతో మహిళా సంఘాల ద్వారా 64 లక్షల మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మహిళా సంఘాలు గ్రూపులుగా ఏర్పడి తయారు చేస్తున్న అన్ని రకాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోంది.

- ఎంపీ కృష్ణ, సెర్ప్ డైరెక్టర్

32 జిల్లాల్లో 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు

తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ కేటాయించాలని నిర్ణయించింది. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 32 జిల్లాల్లో మహిళా సంఘాలకు 2 మెగావాట్ల చొప్పున 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

- వావిల్లా అనిలా, టీజీఎస్ రెడ్కో, ఎండీ

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మహిళ దినోత్సవ సభ సైడ్‌లైట్స్

- ఈసారి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా పలువురు మంత్రులు హరిహర కళాభవన్ ఈస్ట్ గేట్ నుంచి సభా ప్రాంగణంలో వచ్చి తిరిగి అదే మార్గంలో వెళ్లిపోయారు.
- పరేడ్‌గ్రౌండ్ వద్ద 5 గంటల 5 నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు ఇందిరా మహిళా శక్తి 20 ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభిమచారు.
- జ్యోతి ప్రజల్వన చేసి రాష్ట్ర గీతమైన జయహే, జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.
- మహిళ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలను ఉద్దేశించి అరగంట ప్రసంగించారు.
- సభా ప్రాంగణంలో ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేశారు.
- అంతర్జాతీయ వేడుకల్లో మహిళ సోదరీమణులు పాల్గొనేందుకు ప్రభు త్వం 1450 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసింది.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వచ్చిన వాహనాలను, బస్సులను బైసన్ పోలో గ్రౌండ్, కంటోన్మెంట్ గ్రౌండ్‌లను పార్కింగ్ స్థలాలకు కేటాయించారు. వివిధ జిల్లాల నుంచి సభా ప్రాంగణానికి సులభం వచ్చేందుకు ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులను ఆయా చౌరస్తా మార్గాలతో ఏర్పాటు చేశారు.
- వేసవికాలం కావటంతో సభకు వచ్చిన మహిళలకు విజయ డైరీ బట్టర్ మిల్క్, మంచినీటి ప్యాకెట్లును అందజేశారు.
- పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మహిళ దినోత్సవ వేడుకల్లో దాదాపు 50వేలు మంది మహిళలు పాల్గొన్నారు.
- ముఖ్యంగా ఈస్ట్‌గేట్ వద్ద మహిళలు బయటకు వేళ్లేందుకు వేలాదిగా ప్రయత్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం ముగిసేంతవరకు వెళ్లరాదంటూ పోలీసులు అడ్డుకుని గేట్లను మూసివేశారు. దీంతో వృద్ధు లు, పలువురు మహిళలు ఇబ్బందులు పడ్డారు.

- మారేడుపల్లి, (ఆంధ్రజ్యోతి)